హైమవతి

Sl.no: 295

ఆంధ్రపత్రికాప్రచురణము.

అను [illegible] 29



హేమపతి

[illegible]

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.
అనుబంధగ్రంథమాల. 23.



హేమవతి.

ఇది

సోమరాజు రామానుజరావుగారిచే
రచియింపఁబడినది.

అయ్యగారి నారాయణమూర్తి బి. యే. బి. యల్. గారిచే
సంపాదింపఁబడినది

మొదటికూర్పు.

నిడదవోలు
ఆంధ్రప్రచారిణీముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడినది.

1916

వెల రు 0—3—0.

పీఠిక.

ఇది స్వకపోలకల్పితమగు చిన్నికథ. ఈగ్రంథము నురచించిన సోమరాజు రామానుజరావుగారు భాషాసేవ చేయుచున్న మాయాంధ్రగ్రంథప్రచారిణీగ్రంథనిలయమునకు సర్వస్వాతంత్ర్యములతో దీని నొసంగినందులకు వారికి మేమెంతయుఁ గృతజ్ఞతాపూర్వక వందనము లర్పించుచున్నాము.

సంపాదకుఁడు.



కృతిసమర్పణ.

ఈ

చిన్ని నవలను

స్వర్గస్థురాలును

మా

పెదతల్లియు

నగు

కాళ్లకూరి వేంకటనరసమాంబకుఁ

గృతిగా

సమర్పించుచున్నాఁడను.

ఇట్లు

గ్రంథకర్త.

శ్రీరామాయ నమః.

హేమవతి.

మొదటి ప్రకరణము.

గ్రీష్మర్తువు.

అది గ్రీష్మర్తువు. నాఁడు వైశాఖబహుళము. ఎండ నిప్పులు చెరుగుచుండెను. గాడ్పులు మహాభయంకరముగ వీచుచుండెను. మధ్యాహ్నమగుటచే [illegible] సూర్యుఁడు [illegible]యై వెలుఁగుచుండెను. [illegible] [illegible] [illegible] [illegible]చుండెను. [illegible] [illegible] "కా! కా!" యని యఱచుచుండెను.

అట్టి మధ్యాహ్నకాలమున [illegible] నొకబ్రహ్మచారి [illegible] [illegible] [illegible]తుండె, [illegible], [illegible], యుండెను.

ఆతనిసర్వాంగావయవములలో నొక్కటియైనను యొకింతయైనను చల
లించుటలేదు.

రాధాకృష్ణమందిరము గోపాలస్వామి [illegible] దక్షిణపు
తట్టున నున్నది. దానికి మిగుల నంటి గృహములు [illegible]
ప్రాగియుండుటచే [illegible] పడిపోయి [illegible]
[illegible]పోయినది. సాధనములచేతనో, [illegible]
[illegible]నో కాక, యీమందిరమునకు [illegible]
లంటుకొనలేదు.

బ్రహ్మచారిణియొక్క శోకయుక్తమైన [illegible] ని
శాలంబమై, [illegible]యుండెను. ఆమెకు సుమారు నలు
వదియేండ్లుండవచ్చును. ఆమె పొడవైనది. ఆమె యాకా
రము సౌమ్యము, [illegible]ను వ్యక్తీకరించుచుం
డెను. ఆమె వాక్యములు [illegible]యైనవి కావు. ఆమె య[illegible]
[illegible] బ్రహ్మచారిణియని జనులనుచుండెను. ఆ
మె [illegible] యుండలేదు. ఆ
[illegible]చుండెను. పరిపూర్ణము[illegible]
[illegible] దుఃఖము [illegible]. మ
నస్సులో [illegible]మె చాల క్షోభించిపోవుచుండెను.

ఒకొక్కప్పుడామె [illegible]గన్నులు [illegible]
తంబు లగుచుండెను. అప్పుడొకటి రెండు వేడికన్నీటి[illegible]

ఘము నేలరాలి కంటనే యాదృచ్ఛికమైనట్టి శోభించెను. ఆ మె ముఖము [illegible] కేమి కారణమో [illegible] తెలియకున్నాడే తాను.

బ్రహ్మచారి [illegible] ప్రశ్నించెను. ఆ [illegible] యుండెను. బ్రహ్మచారి [illegible] పోవుచుండెను. [illegible] [illegible] యెను. [illegible] "[illegible]! నీ [illegible]."

"కుమారా! [illegible] ముని [illegible] నా [illegible]—"

బ్రహ్మచారి [illegible] చెను. అతని కాళ్ళ [illegible] అప్పుడా [illegible] యెను.

"[illegible]! [illegible] నాకు [illegible] నీకు [illegible] నపి—"

"నాకు ఘనమగు [illegible] తిని. స్వామి కుమారా! సంసారివగుము. నీ [illegible] మెలగాలించి నది?"

[illegible]

"అమ్మా! నాకు వివాహము చేసికొనవలయునను బుద్ధి లేదు. [illegible] మామామ [illegible] గా [illegible] వివాహము [illegible] ంచినాడు. [illegible] ముచే యుండుట? నా [illegible] [illegible] నాయిలు [illegible] [illegible]. నాకిక [illegible]—"

"సుమిత్రా! [illegible] ను. ఆ [illegible] [illegible] ంచినదు [illegible] సుమిత్రా [illegible]?"

అమ్మా! [illegible] [illegible] [illegible] కేమయిన [illegible]—[illegible] [illegible]. [illegible]—"

"[illegible]! [illegible] నా [illegible] [illegible]. [illegible] సుమిత్రా!"

"[illegible]—[illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]"

"అయ్యలారా! దానిని [illegible] ప్రోత్సహించుట సాధా రము లగు. నా యిష్ట [illegible] గా [illegible]. [illegible] మెప్పై నట్టియనపించి [illegible]—"

"ఇ [illegible] ను మానివేసి. నిశ్చయముగా [illegible] జలంబులందొప్ప నది దురాత్మురాలు [illegible]!"

"దానికేం [illegible]. [illegible] గ."

"[illegible] నాకు [illegible]. [illegible] బ్రహ్మవారికై యాజ్ఞవము [illegible] భగిన [illegible] —"

[illegible]కుమారుడు [illegible] కుమారుని. అమె చాల సంతోషభావము [illegible]. ఆను [illegible] నంత చెప్పెను. కాని, [illegible] లేదు. ఆమెకును జాలిగోప ము వచ్చెను.

"కుమారుడా! నీవు నామాటవినవా?" అని యెను.

"క్షమింపుము! జననీ! నీమాట నీ విషయమున విన నిమాట సత్యము."

"తల్లిమాట వినని వాడు పుట్టినను గిట్టినను సమా నమే!"

[illegible]కుమారుడు ఏమియు మాటాడ లేదు. అతడు

వారి [illegible]
నిలుచుండిరి [illegible].

[illegible]

అదృష్టము.

[illegible] అది యొక్కరికిఁ గాఁపురమున్నదికాదు. ఒకచోట నుండునదికాదు. అది కాలచక్రముతోఁ పాటు దాపున నుండి గిరగిరఁదిరుగుచుండును. అది [illegible] వచ్చినవాని నాశ్రయించును. తన కిష్టము లేనివారొటు నది [illegible] యింపదు. ఆశ్రయించినవానిని సిరిసంపదలను మహోన్నతస్థితికిఁ దెచ్చును. అదృష్టము లేనివాఁడు వాఁడు [illegible] ప్రతిష్ఠ [illegible] చుండును. అదృష్టవంతుఁడేమాటలాడినను, ఏమిచేసినను, అన్నియుఁ గలసివచ్చుచుండును. అదృష్టహీనుఁడెంతయాలోచించి చేసిన నేకార్యమును గలుగనేరదు. అతఁడేమాట యాడినను జనులకుఁ గష్టముగ నేయుండును.

గోపాలపురమున నొక పుష్కరిణి కలదు. ఆ పుష్కరిణి సోపానములపై నొకనాఁటిరాత్రి యొకవనితామణి యూసీ

నయము చూచెను. ఆమె అన్నా [illegible] ధూళిధూసరి
ధారి నేలపాలై సతీదేవి [illegible] యుండెను.
ఆమెయొక్క కన్నులు [illegible] సేదియో
కార్యము కనుగొనజాలకుండెను.

గాఢాంధకారము దట్టముగా [illegible] యుం
డెను. తారకాసమూహకాంతి కొలదిగ భూమిపై [illegible]
నరించుచుండెను. అది కృష్ణపక్షము. చంద్రోదయమునకు రెం
డు — లేక — మూడు — గంటలకాలమో సమయమున్న
ను. [illegible] కొన్ని [illegible] గృహములమాత్రము కాన్పిం
చుచుండెను. అవి యాత్రికులగృహములు — క్షణక్షణమును
[illegible] మొదలైన [illegible] — [illegible]
పుష్ప [illegible] చుచున్న [illegible]
ను [illegible] యుండెను.

పాపమా బాలిక యశోదాదుఃఖనిమగ్నయై యుండవల
యును? ఆమెయెవరు? ఆమె యభాగ్యము [illegible] —



హేమలత ౧.

మూఁడవ ప్రకరణము.

పూర్వస్మృతి.

ఇప్పుడు పూర్వోక్తసందర్భములు తెలియుటకై మా చదువరులకు మే మొకింత పూర్వస్మృతిని గలిగింపఁ బూనెదము.

గోపాలపుర ప్రుజమీందారుఁడు నారాయణరాయలు. ఆయన చనిపోవునప్పటికి స్వపుత్రునకు నాల్గవయేఁడు. నాల్గేండ్లశిశువును, ఇరువదియెనిమిదేండ్లవయస్సుగల భార్యను విడిచి నారాయణరాయలు తనముప్పదియవయేట కాలధర్మమందినతరువాత కుముదవతి యన్నయగు నగేంద్రబాబే జమీకార్యములఁ జూచుచుండెను.

నారాయణరాయల కొకమిత్రుఁడుండెను. ఆతనిపేరు నవీనచంద్రుఁడు. అతని కొకకుమారుఁడును కుమార్తెయు నుండిరి. ఆతనికుమారుఁడు చనిపోయి, కొన్నినాళ్లు దయ్యమ్మయుండెనుగాని కూడ వాఁడుకరాదు. ఆతనికూఁతురు హైమవతి. నవీనచంద్రుఁడుకూడఁ జనిపోయెను. నగేంద్రుఁడు తనకుమార్తెయగు హేమలతను, హైమవతిని స్వర్ణకుమారినికూడఁ జిన్ననాఁటనుండియుఁ బెంచెను.

హేమవతి.

స్వర్ణకుమారునకైన హీరనీయవలయమునని సగేం దరిబాపులేని ప్రేమున్నెను. హీరకుగూడ నాతనిపై నత్రియ వ్యాజానురాగముండెను. హీరమణికే కారణమువలనో హైమవతియందిన సహజముగ నీర్ష్యయుండునది. అందులకుఁ గారణమేమో యామెకూడ నెఱుగునని చెప్పఁజాలము. హీరమణి క్షత్రియకాంతయైయుండి యీర్ష్యజనించుట దైవనియోగమెకాని వేఱుకాదు—

స్వర్ణకుమారుఁడు హైమవతిని మోహించియుండెను— హైమవతి యాతని మోహించియుండెను. వారియన్యోన్యప్రణయ ప్రగాఢమని హీరమణి యెఱుంగును. ఈవిషయముకూడ నామె యీర్ష్యవిన మడించెను.

స్వర్ణకుమారునకు హీరమణికి హైమవతిని ద్వేషించియున్న సంగతి తెలియును. అతఁడెప్పుడెప్పుడామెను చాలమందలించుచుండెను. కాని, యీర్ష్యాబద్ధమగు హీరమణికామాటలు కంటకసదృశములై యుండెను.

కొన్నినాళ్లకొకనాఁడు వారుముగ్గురును సుక్తిమతి నదికి స్నానార్థమేగిరి. బాల్యచేష్టలచే వారిట్టటులాడి పాడి చాలలోతునకేగిరి. హీరమణియు హైమవతియు నొకప్రక్కను, స్వర్ణకుమారుఁడు వేఱొకప్రక్కను, స్నానమాడుచుండిరి. అప్పుడు హైమవతి యూఁడిలంబలంబడిపోయెను. హీర య

అచుచువచ్చిన యీవృత్తాంతమును స్వర్ణకుమారునకెఱిగిం
చెను. స్వర్ణకుమారుఁడు చాలవెదకెను. కాని, హైమవతి
కాన్పింపలేదు.

ఆతఁడేమ్పుచుఁ బట్టణములోనికివచ్చెను. ఊరంత
యు గుంపుగూడి యాజలంబుల వెదకిరి. కాని, హైమవతి
కాన్పింపలేదు.

హైమవతిమరణమునకు హీరమణియే కారకురాలని
స్వర్ణకుమారుఁడు సంపూర్ణముగ నమ్మియుండెను. ఆనాఁ
టినుండియు నాతనికి విరక్తి గల్గెను. ఆకారణము నాతనికి
వివాహేచ్ఛ తప్పిపోయినది. అటుపిమ్మట నొకజ్యోతిష్కుఁడు
వచ్చి హీరనువివాహమాడి తాకినవాఁడు మృతినందునని
చెప్పెను.

నాలుగవప్రకరణము.

హీరమణి.

రెండవప్రకరణమున మనమువదలిన హీరమణివృ
త్తాంతము మరల ముచ్చటింపవలయును. హీరమణి యట్లు
శిలానిర్మితపుష్కరిణీసోపానములపైఁ గూర్చుండెను. ఆమెకు
స్వర్ణకుమారునిపైఁ జింతతక్క వేఱేమియును లేదు. ఆమెయూ

లోచనలలోనే నిమగ్నమైయుండెను. ఆమెచిత్తమేకాగ్రమైయుండలేదు. అనేకభావములచే సంకటపడిపోవుచుండెను. ఆమెకప్పుడచ్చట గాఢాంధకారము వ్యాప్తమైనవృత్తాంతమే తెలియలేదు. ఒకవేళఁ దెలిసెనను, ఆమె దానికి భయపడుటలేదు. పిశాచము లామెకు జ్ఞప్తికివచ్చుటలేదు. వచ్చినను, పిశాచము నన్నేమిచేయును? ఆపిశాచము స్వామిమూర్తిని దెచ్చినాయొద్దఁగూర్చుండఁబెట్టి నేనాతనిఁ దనివిదీర నేకాంతముగఁ జూచినపిమ్మట నన్నుఁ జంపినఁ జంపనిమ్ము. అప్పుడు నిర్విచారముగఁ జచ్చెదను." అనుకొనుచుండెను.

ఆమె సాయంకాలముననే యచ్చటికివచ్చినది. ఆతలంపులతోడనే యామెకుఁ జీకటిపడిపోయినది. ఇంకను నామెకింటికేగవలయునను తలంపే లేదు. ఇంటియొద్ద నామెకొఱకెవ్వరును వెదకికొనరు. అది జమీందారునిగృహము. ఎవ్వరేసంకకేగినదియు నెవ్వరును తలంపరు. వచ్చినవారికి భోజనము పెట్టుదురు. లేనివారికిలేదు.

హీరమణి యింక నట్లే కూర్చుండియుండెను. ఆమె యెదుట నాకస్మికముగ నొకభీకరాకారము సాక్షాత్కరించెను. ఆమూర్తింగాంచి హీర యదియొకఢాకినీపిశాచమని తలంచెను. ఆమె వెంటనే,

"నీవెవ్వరవు ?" అనియెను.

ప్రశ్నకుత్తరము రాలేదు. అది నిశ్చయముగఁ బిశాచస్వరూపమేయని హైమవతి తలంచెను.

"ఓసి రాకాసీ ! స్వస్వరూపమును జూపఁగలవా ?"

"నేను పిశాచమును గాను—"

"మరెవ్వరవు ?"

"బాటసారిని—"

"ఆ యొర్వ్య—నాంచాలందు సంచరించినావా ?"

"ఏమి ? నీ నాకే తెల్లవారుగింపలెనా ? నీవెవ్వరు ?"

"నేను వారివాడ—నా—"

"ఓహో ! హైమవతీ ప్రాణహారిణివి నీవేనా ?"

హైమవతి చకితగాత్రియయ్యెను. ఆమె తన మనంబున "ఏమి ఇతనికి దివ్యదృష్టి కలదా ?" అని తలంచెను.

"నీవు హైమవతివి. నీపాలిటి బ్రహ్మరాక్షసివై యీ మహాగ్రామమును నిష్కారణముగఁ గలఁచితివి. ఢాకినీ! నీకింకఁ బరలోకమున నెట్టి ప్రాప్తి గలుగునో, యది నేనిప్పుడు చెప్పఁజాలను. కాని, నీవిపాపము లన్నే నశింపఁజేసెదవు. నేనెవ్వరో నీవెఱుంగవా ? నీజాతకఫలము జెప్పిన జ్యోతిష్కుఁడను. నాకు నీమీఁద కొండొకకారణమున బాగుగఁ గోపము కలదు. దురాత్మ బ్రహ్మరాక్షసీ ! నేను చెప్పిన జ్యోతిష

మసత్యమేమైనను నమ్మనట్లొనర్చితిని. నేను నిశ్చింతముచే యుంటినో నీకుఁ దెలియదు. నీయంతమును చూచువఱకును, నేనూరకుండువాఁడనుగాను. నీయంత్యకాలమున నేనొకపన కార్యమొనర్చెదను. దురాత్మురాలా! నీకుఁ దగినప్రాయశ్చిత్త మీలోకమున నెవ్వరును జేయఁజాలరు. కాని, పరలోకమున నాప్రభువు నిన్నుఁ జాలపాల్పఱచును. అప్పుడు నీవాతనియెదుట నేమియుఁ బ్రత్యుత్తరమీయఁజాలవు. హీరా! ఇది నిశ్చయము. నీకు లజ్జలేదు. జ్ఞానములేదు. స్వర్గకుమారహైమవతుల నిర్మలప్రేమను బలవత్తరమగు ఖడ్గముచేఁ బొలార్చితివి. దురాత్మురాలా! నిన్ను నేనిఁక విశేషముగ నేమియు ననఁజాలను. నీకుఁదగినశిక్ష భగవానుఁడే పరలోకమున విధించియున్నాఁడు. నేనిఁకఁ బోయెదను. నన్ను మాత్రము జ్ఞప్తియందుంచుకొనుము. నీయంత్యకాలముననో, అంతకుఁ బూర్వమో — నేను నీకడకువచ్చి సర్వవృత్తాంతములను జ్ఞప్తికిఁ దెచ్చెదను. నీవప్పుడు పశ్చాత్తాపపడినట్లయిన నీసర్వపాపములును నాశనముకాఁగలవు. హీరా! పోవుచున్నాను. నాపేరు నవకుమారుఁడు—"

అని యా వ్యక్తి గాఢాంధకారమున నదృశ్యమైపోయెను.

హీరమణి తన రెండుచేతులతోడను శిరస్సుమీఁద బాదుకొనుచు దుఃఖింపసాగెను.

హేమవతి.

ఐదవ ప్రకరణము.

ఆదిశక్త్యై నమః!

హేమవతి హృదయాంతరాళము పాపకలుషితమై — మహాపాపాంధకారావృతమై — యుండెను. ఆమె హృదయసంజనిత ఘోరపాపాంధకారమధ్యమున నొకనక్షత్రము గాన్పించుచుండెను. జ్యోతిష్కుఁడాడిన పలుకులన్నియు జ్యోతిర్మయాంచితాకృతి నాయంధకారమధ్యమున నామెకు నక్షత్రభ్రాంతిఁ గొల్పుచుండెను. మహాపాపపంకిలమగు నామె హృదయమునందలి నిబిడాంధకారమించుక తొలఁగి యాస్థానమున నానక్షత్రము ప్రవేశించెను. అదియే యామె హృదయభావములనెల్ల నొక్కక్షణములో మార్చివైచినది.

ఆమె భావనాప్రపంచ మనంతమయ్యెను. హృదయము నిమ్నోన్నతకంటకశిలామయప్రదేశమైపోయెను. ఆప్రదేశమున నాభావములు సరిగాఁ బ్రయాణము సేయఁజాలకుండెను. ఒక్కొకచో జారిక్రిందఁబడుచుండెను. జ్యోతిష్కుని వచనము లామె కత్యంతవిశ్వాసమును గలిగించెను. ఆవిశ్వాసముచే నామె కొకవిధభయోద్రేకము జనియించెను. ఆభయముచే నామె వదన మారక్తమయ్యెను. ఆమె మనస్సు సంచలించిపోవుచుండెను. ఆవేదనముచే శరీరము వణఁ

కుచుండెను. గుండెలు కొట్టుకొనుచుండెను.

ఆమెభావనాప్రపంచమునందనేకములగుచిత్రపటములు దృష్టములగుచుండెను. ఆచిత్రపటములుకూడ నామెభయమునకుఁ గారణములయ్యెను. ఆపటములలో నొకటి, హైమవతీమరణసమయప్రదర్శనము. ఇంకొకటి, తనమరణసమయప్రదర్శనము. వేఱొకటి,తనమరణసమయమ్మున జ్యోతిష్కుఁడువచ్చి మాటాడుట—తేజస్సునెదుట నిబిడతమంబు నిల్వనేర్చునా ? సత్యమునెదుట పాపమునిలుచునా? సరళస్వభావమునెదుట కపటభావము నిలిచియుండునా ? తేజస్సు-సత్యము—సరళస్వభావము—వీనియెదుట, అంధకారము—పాపము—కాపట్యము-ఇవియెల్ల విలుప్తములై పోవును. ఆజ్యోతిష్కుని సత్యవాక్యములయెదుట హిరణ్మణి పాపకృత్యము బయటఁబడియెను. అప్పుడామెహృదయసముద్రమునఁ బశ్చాత్తాపబడబానల ముదయించెను. ఆహృదయదాహముచే నామె తాను హైమవతింజంపుట దోషమని తెలిసికొనియెను. అప్పుడు నిశ్చయముగఁ దానొనర్చిన సర్వపాపములకుఁ బరలోకమునఁ దగినప్రాయశ్చిత్తము గలదని యామెకు భీతికలుగఁజొచ్చెను. ఆమె చుట్టును చూచెను. అంతయు గాఢాంధకారము. అప్పుడామెకు భీతికలిగెను. అచ్చటినుండి లేచి గృహాభిముఖయై వెడలిపోయెను.

పోవుచుండఁగ నామెకు మార్గమధ్యమునఁ బదునొకండుగంటలు కొట్టినసవ్వడి వినఁబడియెను.

ఆఱవ ప్రకరణము.

నగేంద్రబాల.

కుమారదేవగుప్తునిపైఁ గోపముఁజెందినకుముద్వతి యెచ్చటికేగినది? ఆమెకు నిశ్చయముగాఁ గుమారునిపై నంతటికోపమువచ్చెనా? లేదు. ఆమెకుఁ గోపము వచ్చినను, నది చిరకాలస్థాయికాదు. ఆమెకుఁ గుమారునియందుఁ జాలప్రేమ. తనమనస్సునందున్నకోర్కె నాతఁడు తీర్పఁ జాలకుండుటచే నామెకుఁ గోపమువచ్చెను. కాని, యామె పాపము వెంటనే యాకోపమునకుఁ దగినపశ్చాత్తాపము నందెను. ఆమె తనకును, తనకుమారునకును, జరగినసంభాషణమును నివేదించుటకై తనతమ్ముఁడగునగేంద్రునికడ కేగెను.

ఆతఁ డప్పుడు సువిశాలోన్నతసుందరహర్మ్యమున నాసీనుఁడైయుండెను. అది రాధాకృష్ణమందిరము నానుకొనియే యున్నది. అది విచిత్రాలంకారవిలసితంబై, సమున్నతమై చాలనందముగ నుండెను. దానిని స్వర్ణకుమారునిశం

శ్రీయుతనారాయణరాయలు కట్టించియుండెను. హాలో నగేంద్రుఁడొకతివాసిపైనున్నకుర్చీపై నాసీనుఁడై తన ముందుఁగలబల్లమీఁదనున్న లెక్కలకాగితములను చూచుకొనుచుండెను. దగ్గరనే యాతనియుద్యోగియుండెను. కుముదవతి యచ్చటకువచ్చెను.

నగేం—అక్కా! ఏమివచ్చితివి? కూర్చుండుము.

కుముద కూర్చుండి యిట్లనియెను.

"బాబూ! నగేంద్రా! ఏమిచేయుదును? వానిమనస్సు తిరిగినదికాదు"

"ఏమనియెను?"

"ఈవిషయమునఁ దన్ను సంప్రదింపవలదనియెను—"

"ఏమి? తానువివాహమేచూడఁడా?"

"ఆడఁడట!"

నగేంద్రబాబు చాలనాలోచించెను. ఆతనికి స్వర్ణకుమారునిచేష్టలేవియు బాగుగఁ గాన్పింపలేదు. ఆలోచింపనాలోచింప నాతనికి స్వర్ణకుమారునిపైఁ గోపముకూడ నుదయించెను.

"వానియభిప్రాయమేమి?" అని గంభీరముగఁ బలికెను.

"వానిని హైమవతి ప్రేమించియుండెను. హైమవ

తని వాఁడు పేర్మించియుండెను. అట్టి హైమవతి యకాలమరణమునకు హీరమణియే కారకురాలని వాఁడు తలంచుచున్నాఁడు. ఇఁక వాని నమ్మకము వ్యర్థము కాఁజాలదు—"

"హీర హైమవతి నతిలజలంబులఁ ద్రోసినదా?"

"ఆమాట చాలమంది యనుచున్నారు. కాని, నాకా నమ్మకము లేదు"

నగేంద్రుఁడు మాటాడలేదు.

"అదియుఁగాక, మొన్నటి జ్యోతిష్కుఁడు—"

"వాఁడొక దుర్మార్గుఁడు—అది కేవలము మోసము. వాని జ్యోతిషము భస్మమగుఁగాక!"

"నీవొకమారు వానితో మాటాడుము—"

"ఎక్కడనున్నాఁడు—?"

"రాధాకృష్ణమందిరమున—"

"ఏమిపని?"

"జపము!"

"వీని కీజపమెచ్చటదాపురమైనది?"

ఇట్లని నగేంద్రబాబు స్వర్ణకుమారునికడ కేగుటకై లేచెను.

హైమవతి.

ఏడవప్రకరణము.

దురాగ్రహము.

నగేంద్రబాబు బ్రహ్మచారిమహాశయునికడకుఁ బోయెను. అతఁడు చాలఁ గోపముతో నచ్చటకుఁబోయెను. అట్లు రాధాకృష్ణభవనమున కేగ నచ్చట స్వర్ణకుమారుఁడు నిమీలితనేత్రుఁడై ముక్కుమూసికొని జపముచేసికొనుచుండెను. నగేంద్రబాబున కాతనియునికి క్రోధోదయమునకుఁ గారణమయ్యెను. అతఁడు నిమిషకోపి. అందు తాను చెప్పినమాటవినకుండుటయు, తనకూఁతుం జేసికొనకుండుటయు, నామెను పాపాత్మురాలిఁగా నెంచుటయు, నివియన్నియు, నాతని సహజక్రోధమును సముజ్వలితముకావించుచుండెను. అతఁ డల్లునిఁ జూచుటతోడనే "స్వర్ణా!" యని కేకవైచెను. అతఁ డులికిపడి కన్నులువిచ్చెను. అతనిదైవధ్యానము—భక్తిభావములు—అన్నియు వికల్పములైపోయినవి.

ఆకాలమున నిష్ఠాగరిష్ఠులగువారికి భంగముగల్గించుట మహాపాతకముగ నెంచఁబడుచుండెను. దానిని నగేంద్రబాబుకూడ నెఱుంగకపోలేదు. అతఁ డిట్టిపాపకార్య మెనర్చుట కిదియేమొదలు. కాని, యాతనిక్రోధావేశము నెదుట నాత

నికిఁ బాపపుణ్యవిచక్షణజ్ఞానము లేకపోయెను. స్వప్నకుమారుఁ డాతనిం జూచి,

"మామా! నమస్కారము. కాని, చాలఁ బాపకార్యమొనరించితివి—".

"ఏమిరా దురాత్మా! ఏమంటివిరా! పాపకార్యమా! నేను పాపినా? నీకు నోరెట్లు వచ్చినది? నీనాలుక చీరికలుగాను—"

"నీవు కోపపడిన నేనేమనఁగలను?"

"అనుటకు నీవెంత వాఁడవు? నీ దొంగిజపమునకు భంగము గల్గింపుటకూడఁ బాపకృత్యమా?"

"రామ! రామ! పాపము ప్రతిహతంబగుఁగాక!"

"ఏమి! నీకు నాకూఁతు రంతటి ప్రియమైనదా?"

"నాకామె వలదు, మామా! నీవు బలవంతపుఁ బెండ్లి చేయనెంచితివా?"

"దురాత్ముఁడా! నీ పెండ్లియెంత చేయును! నీవెంత చేయుదువు? నీవు తప్ప లోకమునఁ బెండ్లికుమారులేరా?"

"కలరు—నేనామాట చెప్పితినా? మామా! నిష్కారణక్రోధ మేల?"

"నీవు బ్రహ్మచారివే యైపొమ్ము. దురాత్మా! అప్పుడీగోపాలపురపరిపాలన మేమైపోవునని తలంచుచుంటివి!"

"నాకు వలదు. నీవెవ్వరికైనఁ బంచుకొనుము —"

"సరే! అట్లేకానిమ్ము."

ఇట్లని నగేంద్రబాబు వెడలిపోయెను. స్వర్ణకుమారుఁ డతనివంకకే చూచుచుండెను. ఆతని భృకుటి కుటిలమై యుండెను. ఆననము రౌద్రమైయుండెను. నగేంద్రుని, వైలక్షణములఁగాంచి స్వర్ణకుమారుఁడు తనలోఁ దెలియనివ్యసనమ్మొకొనియెను. ఆతనికిఁ జపముచేసికొనవలయుననునిచ్ఛ యాదినమున మరలఁ బుట్టలేదు—ఆతనిచిత్తము చలించిపోయినది—

- - -

ఎనిమిదవ ప్రకరణము.

హీరమణివ్యాధి.

హీరమణి యింటికివచ్చినది. ఆమెహృదయమ్ము చాలక్షోభించిపోవుచుండెను. ఇఁకనామె యాదినము నుండియుఁ బాపము ప్రపంచమున నుత్సాహమయులలోఁ జేరలేదు. ఆమెకు మాటిమాటికిని నవకుమారునివాక్యములు జ్ఞప్తికి వచ్చుచు మనస్సును కలఁచివేయుచుండెను. ఆమె యాదినమున నింటికివచ్చి పరుండెను. కాని, నిద్దురపట్టలేదు. ఆమె కెల్లెడలను చింత, దుర్దశ, ఇవియె కాన్పించుచుండెను. కాని, యామె కెచ్చటను సంతోషము, సుఖము, అనునవి కాన్పించుట లేదు.

ఆమె యైశ్వర్యాలయంబున ననంతసరీసృపములు చెరలాడుచున్నట్లుండెను. అది కంటకశిలామయనిమ్నోన్నతకఠినపర్వతప్రదేశమువలెఁ గాన్పించుచుండెను. ఆహా! ఇంక లోకమున సంతోషమెక్కడనున్నది! సుఖమెచ్చటనున్నది! సంతోషసుఖములు ప్రపంచమున లేనేలేవాయని యామె తలంచుచుండెను.

కొందఱు భాగ్యవంతులకు సుఖముగలదనియు, దరిద్రులకు దుఃఖముగలదనియుఁ జెప్పెదరు. కాని, యది కేవలము పొరపాటు. ఎచ్చటఁ దృప్తియున్నదో, యచ్చట సంతోషముండును. ఎచ్చట సంతోషముగలదో, అచ్చట సుఖముగలదు. ఎచ్చటదుఃఖముగలదో యచ్చట కష్టముగలదు. దరిద్రుఁడయినను సంతుష్టచిత్తుఁడయినచో సుఖవంతుఁడగును. భాగ్యవంతుఁడయినను, అసంతుష్టచిత్తుఁడైనచో దుఃఖియగును.

హీరమణి కేమిలోపమున్నది? ఆమెకుఁ గట్టుటకును తినుటకును అన్నియునున్నవి. కాని, యేమిలాభము? ఆమెకు సంతోషములేదు. దానివలన సుఖముకూడ లేదు. దురదృష్టశోకదేవతలామె యిరుపార్శ్వముల నిలిచి యామెకు విచారమయవింజామరలను విసరుచున్నవి. ఇంక నామెకు సుఖమెంట్లువచ్చును? పాపమువలనఁ జిత్తక్షోభముకలుగును. దాని

వలన సుఖము శూన్యమగును. ఇంక హీరజన్మమధ్యమున సుఖమే లేదా ? ఆమెజీవనము దుఃఖముతో నంతముకావలసినదేనా ?

పుష్కరిణినుండి యింటికేగినతరువాత నిరంతరాలోచనలచే హీరకుఁ జాలసేపు నిద్దురపట్టలేదు. తుదకెట్లో యామె కోడికూఁతవేళకు నిద్రించెను. ఆనిద్రకూడ నామెకు నిరంతరాయముగ పట్టలేదు. ఆమె కొకస్వప్నము వచ్చెను.

ఆస్వప్నమున హీరమణి పుష్కరిణికడఁ గూర్చుండియుండెను. ఆమెకడకప్పుడు జ్యోతిష్కునితోఁ గలసి హైమవతియు వచ్చెను. ఆమెమోము పూర్వమువలె లేదు. హైమవతి శిరోజము లంబద్ధములై యుండక విముక్తములై యుండెను. ఆమెమోము మాలిన్యమయమైయుండెను. శరీరమున జీర్ణ వస్త్రములు కట్టఁబడియుండెను. ఆమెయిరుఁగన్నులు నారుణ్యమును వహించి సంధ్యారాగమును మఱపించుచుండెను. మోము జేవురించి భయంకరముగ నుండెను. ఆమె వడివడి నడచుచు హీరమణికడకు వచ్చి,

“హీరా ! నీయాయువు మట్టమయినది. నీవీవిచారముతోడనే మృతినందెదవు. నీవు చేసినకృత్యములకు ఫలమనుభవించుటకై నాదగ్గరకురమ్ము. చిన్నినవకుమారుఁడు తీసికొనివచ్చును.” అనిపలికెను.

ఆమాటలువిని హీర జలఁకిపోయెను. అవి యతిభయంకరములై యుండెను. పరికంపితనయనద్వయై, హీర క్రిందఁబడిపోయెను. హైమవతి యామె [illegible] నొకతన్నుతన్ని వెడలిపోవుచుండెను. ఆతన్నువలన నామెకు మెలకువవచ్చెను. ఆమెకిఁకను హైమవతి యాడిననిష్ఠురవాక్యములు శ్రవణశూలములగుచుండెను. అవి యెచ్చటనుండియో, మేఘగర్జనలతో మిశ్రితములై నభోమండలమునుండి వచ్చుచునే యుండెను. హీర చాలభయపడిపోయెను.

ఆమెహృదయము కొట్టుకొనుచుండెను. తాపము హెచ్చిపోవుచుండెను. ఆమె కెంతయో జ్వరమువచ్చినట్లుండెను. అట్లే యామె నేలపైఁ బడిపోయెను.

తెల్లవారినతరువాత నాయిల్లూడుచుట కొకదాసి యచ్చటికివచ్చెను. కటికనేలమీఁదఁబడిపోయిన హీరంజూచి యది చాలనాశ్చర్యపడి యావద్వృత్తాంతమును కుముదవతి కెఱింగించెను. ఆనాఁటినుండియు హీరమనోహృదయమున నొకవిధమగువ్యాధిప్రవేశించెను.

తొమ్మిదవ పరిచ్ఛేదము.

నవకుమారుని నూత్నవృత్తాంతము.

నవకుమారుఁ డొకదినమున మరల స్వర్ణకుమారునకు దర్శనమిచ్చెను. ఆస్థలము శుక్తిమతీనదీతీరము. సమయము సాయంకాలము. అప్పటికి స్వర్ణకుమారుఁడు స్నానార్థమేగియుండెను.

చీఁకటి యప్పుడప్పుడే వ్యాపించుచుండెను. కీటకపతంగముల నిస్వనము లెల్లయెడల వినఁబడుచుండెను. శుక్తిమతీనదీతరంగంబులు కలకలారావంబులతో జరగిపోవుచుండెను. అందందు సైకతకూలంబులు నదీప్రవాహమున విరిగి నీటిలోఁబడుచుండెను. ఆసైకతకూలంబులు విరిగిపడినప్పుడు మాత్రము జలమించుక కలఁగి, మరల స్వచ్ఛందగభీరభావముతోఁ బ్రవహించుచుండెను. నదీవేగం బినుమడించుకొనివచ్చు తరుకాండము లందందు శుక్తిమతీజలంబులఁ గాన్పించుచుండెను. అందందు నదీమధ్యమున నొక్కొకపడవ నిశ్చలముగఁ బ్రయాణమొనర్చుచుండెను. ఒక్కొకచో నంవలిబాటసారులు సాయంకాలభోజనములకై యొడ్డునకుఁ జేరుచుండిరి. ఆపడవలలోని మినుకుమినుకుమనుదీపపుఁగాంతులు లోతునకుఁ గాన్పించుచుండెను. ఆకసమున నప్పుడప్పుడే తల

సూపుచున్న నక్షత్రమాలికలు శుక్లమతీజలంబులం బ్రతి ఫలించుచుండెను. ఆసమయమున నొకరిద్దరువిలాసపురుషు లాసికతాతలంబున సంగీతధ్యానమొనర్చుచుండిరి. అనేకు లుస్త్రీలు మృణ్మయపాత్రంబుల జలముంగొనిపోవుచుండిరి. మరికొంద ఱాయిసుకతిన్నెపై—నచ్చటచ్చట గుంపులు గుంపులుగఁ గూర్చుండి నేమేమియో లోకాభిరామాయణ మొండొరులతోఁ జెప్పుకొనుచుండిరి.

నవకుమారునింజూచి స్వర్ణకుమారుఁడు నమస్కరించి యిట్లనియెను.

“ మహాశయా ! ఎప్పుడువచ్చితిరి ? ”

“ ఇప్పుడే ! —కాని, యేమట్లుచిక్కిపోయితివి? మనోవ్యాధియా ? లేక, భుజించుట లేదా ? ”

“ ఏదియును లేదు. కొంచెము సేపిటకూర్చుందముగం డు—చల్లగనున్నది ” వారిరువురు నాసైకతస్థలంబున నాసీనులైరి.

స్వర్ణ—మీచరిత్రమేమో చాలగనున్నదంటిరే ! కాని, చెప్పరైతిరి.

నవ—నాయిప్పటిపేరు నవకుమారభట్టాచార్యుఁడు— నేను చాలగుప్తముగ నున్నాఁడను—మహాశయా ! నే. రో యంవృత్తాంతము కొన్నినాళ్లకుఁ దెలియఁగలదు.

నేనిప్పుడు నీకొకసువచ్చినవృత్తాంతము చెప్పెదను.

స్వర్ణ— అదియేమి?—

సన— ఇంక కొన్నిదినములలో హీరమణి మృతినొందును.

స్వర్ణచంద్రుఁ డాశ్చర్యపడియెను.

"హీరమణిగారా?" అనియెను.

సన— అవును— నామాటనిశ్చయము. నాజ్యోతిష మందలి నైపుణ్య మెంతటిదో నీకే తెలియంగలదు.

సనత్కుమారునిమాటపై స్వర్ణకుమారునకుఁ జాలన మ్మకముగలదు. అతఁడాతనిమాటలను విశ్వసించెను. అటుతరువాత వారేమేమో చాలసేపు సంభాషించిరి— సనత్కుమారుఁడు తనకుటీరాభిముఖుండై పోయెను.

పదియవపరిచ్ఛేదము!

సనత్కుమారునిమాట నిశ్చయమే!

హీరమణివ్యాధి నానాఁటికానాఁడు హెచ్చుచుండెను. ఆమె యున్మాదగ్రస్తయై నిరంతరము పిచ్చిపిచ్చిపాటలం బాడుచుండెను. ఆమె కనవరతము జ్వరము వచ్చుచుండెను. నేఁడామెకు జీవితాశ యేమాత్రమును లేనట్లుండెను.

వైద్యులు సంజీవివంటి యౌషధముల నిచ్చుచుండిరి. కాని,
మనోవ్యాధికి మందుగలదా ?

ఆమాట హీరమతికిఁ దెలియును. ఆమె తనకు వై
ద్యులిచ్చిన యౌషధములన్నీ శయ్యక్రింద దాఁచి యుంచు
చుండెను. అవి యనంతములై శయ్యక్రిందనే మఱుఁగుచుం
డెను. హీరమతి యాయువు తుదముట్టసాగుచుండెను.
స్వచ్ఛందగౌరవర్ణముగల యామె మొగము రక్తహీనతచే
నత్యంతపాండువర్ణముం దాల్చెను. ఆమె కృశించిపోయెను.
ఆమెహృదయపాపము, పశ్చాత్తాపముచే నశించిపోయినది.
కాని, యామె కింకను స్వర్ణకుమారునివిూఁదఁగలప్రేమ న
శింపలేదు. ఆమె తనజీవితకాలమధ్యమున నాఁగనోకమా
రు దర్శింపఁగలయునని తలంచుచుండెను—కాని, యాతఁ
డెన్నినాళ్లకును నామెకు దర్శనమీయలేదు.

ఒకనాఁడామెకు కాలముగ్రక్కు చాలగందరగోళ
ముచేసెను—కుమారదసలియు సగేంద్రబాలయు, ఆమెమం
చముకడఁ గూర్చుండిరి. హీరమతికి మందులుపోయువైద్యు
లసంఖ్యాకానాఁడు పరిమితియే లేదు. ఎన్నిమందులిచ్చినను
లాభములేకుండెను. ఆరాత్రి జీవించినచో నామె నూరేం
డ్లుబ్రతుకునని వైద్యులు చెప్పుచుండిరి. కాని, యామె కా
రాత్రి యెట్లుగడచును ? ఆమె జీవించుమార్గమేమియును

లేదు. ఆమె కాయాసము జనించినది. కంఠమ్మునఁ గఫము గ్రమ్మెను. మాటగొణఁగుపోయెను. మాటలు సరిగా తెలియుచుండుట లేదు. ఆమె తనదగ్గరనున్న కుముదవతితో మెల్లగ, "స్వర్ణ—దర్శనము—" అని పలికెను.

ఆమెవాక్యార్థము కుముదవతికి బోధపడియెను. ఆమె రాధాకృష్ణమందిరమునకరిగి కుమారునిఁ జూచి "నాయనా! అవసానకాలమున నిన్నుఁ జూడఁగోరుచున్న హీరమణికి దర్శనమిమ్ము—" అని పలికెను. ఆమాటల కాతని హృదయము కరఁగిపోయెను. అప్పుడాతనిప్రక్కనె నతని మామఁడుకూడ నుండెను. వెంటనే యిరువురును హీరమణి కడకువచ్చిరి. హీరమణి స్వర్ణకుమారునకు నమస్కరించి లేవఁబోయెను. కాని, బలహీనతచే నామె లేవలేకపోయెను. ఎల్లరును "వలదు—వలదు—" అనిపలికిరి. ఆమె పరుండి స్వర్ణకుమారుని తనదగ్గరఁ గూర్చుండుమనియెను.

స్వర్ణకుమారునకు హీరమణినిచూచుటతోడనే గుండెలుపగిలిపోయెను. అతఁడెప్పుడును నట్టివికారస్వరూపిణిని చూచియుండలేదు. ఆమెయిష్టానుసార మాతఁ డచ్చట నాసీనుఁడయ్యెను. స్వర్ణకుమారుఁడు కన్నులుమూసికొని కూర్చుండెను. అతఁ డింక నామెమోమువంకఁ జూడఁజాలకపోయెను. హీరమణి యాతనిచేయిపట్టుకొని యస్పష్టధ్వని

తో నిట్లు చెప్పఁదొడంగెను.

"స్వర్ణకుమారా! నిన్నే నాథునిఁగా—తలంచితిని. కాని,—నకోర్కె యీజన్మమున ఫలించినదికాదు—హైమను చంపినపాపాత్మురాలను నన్ను క్షమింపు.—స్వర్ణా—నన్ను—క్షమింపవా!"

ఆమె కాయాసము హెచ్చెను. ఇఁక మాటాడఁజాలకపోయెను. ఆమె ప్రాణావేగముచేఁ దల్లడిల్లిపోవుచుండెను. మరల నామె యోపికతెచ్చుకొని మరియు నిట్లు చెప్పఁదొడంగెను.

"ఆపాపము—చేసితిని—అనుభవించితిని—ఇఁక—క్షమ—దైవమునొద్ద—ఇదియే—ప్రార్థన—స్వర్ణా!—క్షమింపుము!"

ఆమెమాట మరల సన్నగిలెను. ఆవేదనచే నామె కొట్టుకొనసాగెను. ఆమెకు మరణయాతన కలిగెను. అందఱును దుఃఖించుచుండిరి. కుముదపతి యామెను కౌఁగిలించుకొని యేడ్చుచుండెను. వృద్ధదాసుఁడొకఁడు రామభజనము చేయుచుండెను.

స్వర్ణకుమారునకు భరించుటకు వీలులేని యొకవిధమగు చింత కలిగెను. ఆతనికన్నులనుండి యప్రయత్నముగ నుష్ణబాష్పకణంబులు రాలసాగెను. ఆతఁడిదివరలో నెప్పు

డు నిశ్చయముగ సుఖించియుండఁగలఁడు.

హీరమణి మరల మాటాడెను.

"హా! — స్వర్గ — పోవుచున్నాను — తండ్రీ — నేను చచ్చుచున్నాను — తండ్రీ — స్వర్గ! — స్వర్గ! —"

ఆనామోచ్చారణముతో నామెవాక్కు నిలిచిపోయెను. ఒకింతసేపునకామె కాలుసేతులు చుట్టుకొనిపోవుట కారంభించెను. కుముదవతియు నగేంద్రుఁడును హీరమణిని గ్రిందఁబరుండఁబెట్టి యామెమీఁదఁబడి దుఃఖించుచుండిరి. ఒకింతవడకునకామె ప్రాణవాయువులు మహావాయుప్రపంచములోఁ గలిసిపోయినవి. అందఱును దుఃఖసాగరమున మునింగిరి. స్వర్గకుమారుఁడు సనత్కుమారుఁడు చెప్పినది సత్యమైనదని యనుకొనసాగెను.

పదునొకండవ ప్రకరణము.

ఉన్మాదనిమృతి.

హీరమణి మరణముచే నగేంద్రునిహృదయము చెదరిపోయెను. ఆసరళస్వరూపిణి — ఆప్రేమమయి — ఆ యానందదాయిని — ఆపితృభక్తియుక్త — హీరమణి మృతినందిన తరువాత నీలోక మరణ్యప్రాయంబుగ నగేంద్రుఁడు భావించుచుండెను.

హీరమణి శిష్టే గర్భమున్ని నక్ష త్రయంత పేరిమగలదు. అత
నికి పూర్వగతమేమియు తెలియకున నాతఁడామెనే తన
యునిగను తనయగను తలంచుచుండెను. అతని పేరిమ బల
వత్తరమైనదగుటచే దానిని నాతఁడు ఖండింపఁజాలకుండెను.

అతఁడు నిరంతరము చింతాక్రాంతుఁడై యుండెను.
ఒకరితో మాటాడుట లేదు. ఒకరిని చూచుట లేదు. అతఁ
డున్మత్తునివలె నుండెను. హీరమణియు నిట్టి విచారముచే
మృతినందినది. ఒకటికి రెండగునేమో యని మూతనివిషయ
మున నెల్లరనుమానపడుచుండిరి. వారియనుమానమే నిశ్చ
యమయ్యెను. క్రమముగా నాతనికి మనోవ్యాధి ప్రబలమై
శరీరము శుష్కించిపోయెను.

ఉద్యోగియొకఁడు సంతకములు చేయుటకై కాగితము
లను తీసికొనివచ్చెను. కాని, యాతఁడు సంతకములు చేయ
లేదు. ఆతనికి సరిపెట్టలేక ఉద్యోగి వెడలిపోయి కాగి
తములమీఁదఁ దానే సంతకములను చేసెను. దానినెవ్వరును న
మ్మలేదు. ఉద్యోగులందఱును జమీందారునిసంతకమే యుం
డవలయునని వాదించిరి. కావున, నీయుద్యోగి యేమిచేయు
టకును తోఁపక యూరకుండెను. రాజద్రోహులు చాల
మంది ప్రబలిరి. రైతులు పన్నుచ్చుట మానివేసిరి. ఉద్యోగు
లు వచ్చినచోట పన్నులు రాఁబట్టుకొని పాఱిపోవుచుండిరి.

రాజ్యము పాడయిపోవు నవస్థకు వచ్చినది.

ఉద్యోగియొకఁడు స్వర్ణకుమారునికడకువచ్చి సర్వ వృత్తాంతమును నివేదించెను. స్వర్ణకుమారునకు నగేంద్రుని మీఁదఁ జాలఁ గోపము వచ్చెను. ఆతఁ డావిషయమును మందలించుటకై నగేంద్రునికడ కేగెను.

నగేంద్రునకు సహజముగ స్వర్ణకుమారునిమీఁద నీర్ష్యగలదు. ఇదివఱకే నాతనిమీఁదఁ గలిగినక్రోధము హీరమణిమృతిచేఁ బ్రబలమయ్యెను. హీరమణిమృతికి స్వర్ణుఁడే కారకుఁడని యాతనినిశ్చయాభిప్రాయము.

స్వర్ణుఁడు నగేంద్రునికడకువచ్చెను. నగేంద్రుఁడు మాటాడలేదు. ముగ్ధుఁడై కూర్చుండియుండెను.

స్వర్ణ—మామా! రాజ్యము కల్లోలముగనున్నది.

నగేంద్రుఁడు ప్రత్యుత్తరమీయ లేదు.

స్వర్ణ—మాటాడవేమి?

నగేం—దురాత్మా! ఇదియంతయు నీవలననే—

స్వర్ణ—నావలననా! మామా! ఏమి యీయనాత్ర దము—

నగేంద్రుఁడు క్రోధావేశముచే వణఁకిపోవుచుండెను. ఆతనికి యుక్తాయుక్తవిచారణజ్ఞానము నశించిపోయెను. ఆతఁడు స్వర్ణకుమారుని చెంపమీఁద నొకదెబ్బఁగొట్టి.

"హాహా పుత్రుడా! వెడలిపొమ్ము—" అని పలికెను.

స్వర్ణకుమారుఁడు యుక్తవయస్కుఁడు. అది యొకరిచేఁబడుటకు దగినవయసుకాదు. అతనిమనస్సు వికలమై పోయెను. తోడనే యాతఁడు "మామా! నీవు కొట్టితివని నాకుఁ గ్రోధము లేదు. కాని, నీబుద్ధిహీనతకుఁ జాల విచారించుచున్నాను. నీవు వెడలిపొమ్మనినప్పు డిచ్చట నొకక్షణము నిలుచుట నాదిదోషమే!" అని పలికి చివాలున వెడలిపోయెను. దానినొక సేవకుఁడు చూచుచుండెను. అతఁడు వెడలిపోయి కుముదవతితోఁ జెప్పెను. ఆమె శోకించుచు కుమారునికై వెదకించెను. కాని, యాతఁ డెచ్చటను గానిపింపలేదు.

కుముదవతి శోకసాగరమున మునింగెను. ఆమె శోకముంజూచి నగేంద్రుఁడుగూడఁ జాలసేపేడ్చెను. తానుచేసినపని తప్పని యాతఁడు తెలిసికొనియెను. అతఁడు క్రమముగ నున్మాదుఁడై పోయెను. ఆయున్మాదము క్రమముగ బలవత్తరమైనదిగఁ బరిణమించెను. ఇఁక నదిప్రాణములను గూడఁ దీయఁగలిగియుండెను. గోపాలపురమందలి ప్రజలందఱును వారిస్థితికి విచారించుచుండిరి.

నగేంద్రునిప్రాణవాయువు లాకస్మికముగ నెగిరిపో

యెను. దగ్గరనున్న వైద్యుఁడు తన చేతిలోని మందుగిన్నెను క్రిందఁబాఱవైచెను.

పంచదశః ప్రకరణము.

నరకమార్గదర్శనము.

ఇంటనుండి వెడలి స్వర్ణకుమారుఁడు క్రోధశోకపూరితచిత్తముతో నెచ్చటికిఁబోయెను? ఆతఁ డెచ్చటికిఁబోఁ గలఁడు? ఆతనికి గమ్యస్థాన మెచ్చటనున్నది? ఆతఁడే లక్ష్యస్థలమును నిర్దేశించికొనియెనా? లేదు. ఆతనికొక గమ్యస్థానము లేదు. ఒక మార్గము లేదు. ఒక తలంపు లేదు. నగేంద్రుని నిష్ఠురవాక్యబాణపాతమును భరింపలేక—ఆతఁ డిల్లు విడిచిపోయెను. కొంతదూర మేగుసరి కాతనికి నవకుమారుఁ డెదురుపడియెను. నవకుమారున కిదివఱకే యన్ని సంగతులును తెలిసినవి. ఆతఁడు స్వర్ణకుమారునిం జూచి, "స్వర్ణా! ఎచ్చటి కేగుచున్నావు?" అని పలికెను.

స్వర్ణకుమారునిమనస్సు రోసిపోయినది. ఆతనికి విరక్తి గలిగెను.

"ఎచ్చట నామరణమునకుఁ దగినయుపాయము గాన్పించునో, యచ్చటికిఁ బోయెదను—"

నవకుమారుఁడుకొంచెమాలోచించెను. అతఁడిట్లనియెను.

"నీవాదివరలో నాకుటీరముంజూడవచ్చెదనను చుంటివి. ఇప్పుడువచ్చెదవా?"

"వచ్చెదను—"

ఇరువురును నవకుమారకుటీరాభిముఖులై బయలువెడలిరి. మార్గమధ్యమున నవకుమారుఁ డిట్లనియెను.

"స్వర్ణకుమారా! నీవు నాచరిత్రమును చెప్పుమంటివి. నాకిప్పుడు సమయమువచ్చినది. నాది గోపాలపురమే! నేనింటనుండి పోవునప్పటికి నీవు చాలఁ జిన్నవాఁడవు. నాతండ్రి నవీనచంద్రోపాధ్యాయుఁడు. నేను చిన్నప్పుడు వైరాగులలోఁ గలిసిపోయితిని. తరువాత నేను ప్రయాగలో మృతినందితినని మాయింట నెవ్వరో చెప్పిరి. అటుపైని నేనొక నాఁ డింటికివచ్చితిని. అది సాయంకాలమగుటచేతను, నేను చనిపోయితినని వినుటచేతను, ఆయూరివారందఱు పిశాచభ్రాంతిచే నన్ను రాలతో రువ్విరి. నేను వేఱుదిక్కులేక యీయూరికిసమీపముననున్న యడవిలోఁ గుటీరమువైచుకొనియుంటిని. నాకొకచెల్లెలుండెను—ఆమెహైమవతి—"

హైమవతియనినతోడనే స్వర్ణకుమారుఁ డులికిపడెను. అతఁ డేకాగ్రచిత్తముతో వినుచుండెను. నవకుమారుఁ డింకను చెప్పుచుండెను.

"నాతండ్రి కొన్నినాళ్లకు మృతినొందెను. హైమవతి యీపుల్లుచేసినది. నీవామెను ప్రేమించితివని చాలసంతసించితిని. కాని, దైవము వేరుగానూహించెను."

ఈమాటలు వినునప్పుడు స్వర్ణకుమారుఁడు శోకాకులచిత్తుఁడయ్యెను. నవకుమారుఁడు చెప్పసాగెను.

" హైమవతి నతలజలంబులందో ప్రెస్తహీరమీఁద నాకుఁ జాలఁ గోర్కెయుండెను. నేనామెయందు మనుజాతవలయువని యున్న జ్యోతిషము చెప్పెను. అటుతరువాత నాకొకస్త్రీ శుక్తిమతినదిలో దొరికెను. ఆమె యింకను బాలికయే. కావున హీరమణిచనిపోయినతరువాత నామెను నీకిచ్చి పెండ్లిచేయవలయునని తలంచితిని—"

ఇట్లు సంభాషించుచుండఁగనే వారు కుటీరమునకు వచ్చిరి.

పదుమూఁడవప్రకరణము.

హైమవతి నిజముగ మృతినందినదా?

హైమవతి నిజముగ మృతినందినదా లేదు. ఆమె యట్లుమృతినందినయెడల గ్రంథమునకు హైమవతీనామమే లవచ్చును ?

ఆ సుకుమారుఁడు సుశిక్షితమతి జలంబులనుండి రక్షించిన దామెనే! స్వర్ణకుమారులు కుటీరములోని కేగిరి. అచ్చటస్వర్ణకుమారుఁ డాకస్మికముగ హైమవతి గాంచెను. ఆతఁడు వెంటనే భ్రమఁజెంది మూర్ఛపోయెను. హైమవతి వెంటనే "హా! నాథా!" యని యఱచుచువచ్చి యాతని శిరస్సు నాశిలాతలమునుండి తీసి తనయంకభాగమున నిడుకొనియెను. అతఁ డింకను లేవలేదు. ఆమె యాతని మోముపై నిర్మలశీతలోదకము జల్లుచుండెను. కొంత ఘడి కాతఁడు లేచెను.

"హా! హైమవతీ! నీవింకను జీవించియుంటివా! నేను నిద్రించుచుంటినా? మేల్కొనియుంటినా!"

అని పలుకుచు నాతఁ డామెను గాఢముగఁ గౌఁగిలించుకొనియెను. చిరకాలమునకుఁ గలిగిన సందర్శనముచే నా ప్రేమమయమూర్తులు—అగాధమగు నెంతటి సంతోషసాగరమున మునింగియుండిరో, అనుభవముగల నూతనదంపతు లూహించుకొందురుగాక! వారి సంతోషమును, సౌఖ్యమును వర్ణింపఁ దలంచినచో నీచిన్నిపాత్రము చాలదు. కావున, దానిని మా పాఠకులే యూహించుకొందురుగాక యని వదలివేయుచున్నారము.

పదునాల్గవ ప్రకరణము.

ముగింపు.

ఈ గ్రంథమును ప్రారంభించినది మొదలు వారితోఁ బరిచయులమైయున్న మేమిప్పుడు మా పాఠకమహాశయులకడ సెలవుఁదీసికొనవలసినవార మగుచున్నారము !

ఇంకను మేమీచరిత్రమునఁ జెప్పవలసినవిశేషాంశము లేవియును లేవు. స్వర్ణకుమారుఁ డింటికేగి మాతులు నిమరణమునకై చింతించి— యాతనికిఁ బారలౌకికకృత్యములను నిర్వర్తించెను. అటుతరువాత నొకశుభముహూర్తమున, స్వర్ణకుమారుఁడు హేమనళిని వివాహమాడి గోపాలపురపుజమీందారుఁ డయ్యెను. నవకుమారుఁడు తనజీవితశేషమును గోపాలపురమున గడపెను. ఆతనియద్భుతచరిత్రమున కందఱును వెఱఁగుపడిరి.

నవకుమారునివసకుటీర మిప్పుడు విహారమందిర మయ్యెను.

సంపూర్ణము.

అనుబంధగ్రంథములు.

1. రాధారాణి.	0	4	0	0	4	0
2. యుగళాంగుళీయకము.	0	3	0	0	3	0
3. రాజభక్తి.	0	2	0	0	3	0
4. లీల.	0	3	0	0	4	0
5 సాధన.	0	5	0	0	7	0
6. ఇందిర.	0	3	0	0	4	0
7. ప్రభావతి.	0	2	0	0	3	0
8. మాలతి.	0	1	6	0	2	0
9. కమలాకాంతుఁడు.	0	1	6	0	2	0
10. * పరిమళ.	0	6	0	0	8	0
11. రజని.	0	6	0	0	8	0
* 12. నీరద.	0	5	0	0	7	0
13. సీతావనవాసము.	0	5	0	0	7	0
14. ఉన్మాదిని.	0	3	0	0	4	0
15. సంతాపకుఁడు.	0	4	0	0	5	0
16. ఆరణ్యక.	0	6	0	0	8	0
17. వియోగిని.	0	3	0	0	4	0
18. కృష్ణకాంతునిమరణశాసనము.	0	6	0	0	8	0
19. చంద్రసేనుఁడు	0	4	0	0	5	0
20. వ్యాఘ్రాచార్యబృహల్లాంగూలము.	0	2	0	0	2	6
21. ఉన్మత్త	0	2	0	0	2	6
22. మీరాబాయి.	0	1	0	0	1	0
23. రాణితారాబాయి.	0	1	0	0	1	0
24. కాబూలుసాహేబు.	0	1	0	0	1	0
25. భారతమహిళ.	0	5	0	0	7	0
26. భారతీయులయుపనివేశములు.	0	2	0	0	2	6
27. హారావళి. (ప్రథమభాగము.)	0	3	0	0	4	0
28. హారావళి. (రెండవభాగము)	0	3	0	0	4	0

10998